


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 19 ఫిబ్రవరి 2026 - పేజీలు 9




## ఉద్యోగం కొడుకుది.. వసూళ్లు తండ్రివి

- విలువలు నేర్పాల్సిన తండ్రే.. కొడుకు తరపున లంచం తీసుకుంటూ దొరికిన వైనం.
- నకరికల్లు మండలం చేజర్ల గ్రామంలో ఏసీబీ దాడులు
- అధికారుల దాడుల్లో పట్టుబడ్డ ఎనర్జీ అసిస్టెంట్ నక్కబోయిన నాగేంద్రబాబు తండ్రి
- రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న గుంటూరు అడిషనల్ ఎస్పీ మహేంద్ర మాత్రే

2లో..

నేటి నుంచి ఉపవాసాలు

ముస్తాబైన మసీదులు

ఖురాన్ అవతరించిందని ముస్లింల విశ్వాసం

## కనిపించిన నెలవంక...

# రంజాన్ మాసం ప్రారంభం...

**మంగళగిరి, మాచవరం మేజర్ న్యూస్:** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. బుధవారం నెలవంక కనిపించగా, గురువారం వారం నుంచి ఉపవాసాలు ప్రారంభంకానున్నాయి. నెలరోజుల అనంతరం షవ్వాల్ నెలవంక కనిపిస్తే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ఈ మాసంలోనే దివ్య ఖురాన్ అవతరించిందని ముస్లింల విశ్వాసం. ఖురాన్‌లోని 30 అధ్యయాలు ఈ మాసంలోనే పూర్తి చేస్తారు. దీనినే తరావీహ్ నమాజ్ అంటారు. తరావీహ్ నమాజ్ కోసం మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### రంజాన్ దీక్ష ప్రాముఖ్యత



రంజాన్ ఉపవాస దీక్షలో సహరీ, ఇఫ్తార్ ముఖ్యమైనవి. తెల్లవారుజామునే నిర్దేశిత సమయంలో అన్న పానీయాలు తీసుకోవాలి. దీనినే సహరీ అంటారు. ప్రతి రోజు కొన్ని నిమిషాల తేడాతో సూర్యాస్తమయం లో ఉపవాస దీక్ష విరమించడమే ఇఫ్తార్. తెల్లవారుజామున ఉపవాస దీక్షా సమయం ప్రారంభమైన నాటి నుంచి

03 పేజీలో

**“ నెలరోజులపాటు ఉపవాస దీక్షలు...**

రంజాన్ మాసంలో ముస్లింలు 30 రోజులపాటు ఉపవాస దీక్షలు పాటిస్తారు. దైనిక పనులు చేస్తూ కఠోర ఉపవాసం (రోజా) చేస్తూ అల్లాహ్‌ను స్మరిస్తారు. నిరుపేదలు పడే ఆకలి బాధ ఎలా ఉంటుందో ఉపవాసాల మూలంగా అనుభవంలోకి వస్తుంది. ఉపవాసం అంటే కేవలం నీరు, ఆహారం తీసుకోవడమే కాదు. అన్ని రకాల చెడు కార్యాలు, అన్యాయం, అధర్మం, కామ కోరికలు మనసులోకి రానివ్వకుండా పాపక్రియల నుంచి దూరంగా ఉంటూ అల్లాహ్ స్మరణ చేస్తూ తనకు తాను అంతర్గతంగా ఆత్మ ప్రక్షాళన చేసుకోవడం. ”

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

● అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినుకొండలో పర్యటించ నున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన కార్యా లయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి విభాగం సమన్వ యంతో పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర‘ కార్యక్రమం పర్యటనలో భాగంగా వినుకొండలోని ఎన్.ఎస్.పి గ్రౌండ్‌లో ఏర్పాటు

మిగతా 3లో

## జనన, మరణాలు జరిగిన 21 రోజులలోపే నమోదు చేసుకోవాలి

– నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జనన, మరణాలు జరిగిన 21 రోజులలోపు ఉచితంగా నమోదు చేసుకోవచ్చని, 21 రోజుల అనంతరం నిర్దేశిత ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని, జనన, మరణ నమోదులపై రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జిఓఎంఎస్ 28 ద్వారా నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని నగర కమిషనర్

మిగతా 03

## అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి తెప్పోత్సవము



పెదకాకాని మేజర్ న్యూస్: పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో భాగముగా బుధవారం శ్రీ భ్రమరాంబ అమ్మవారిని విశేష ఆలంకారంలో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు జరిగాయి. అనంతరము పూర్ణాహుతి, వసంతోత్సవము, త్రిశూల స్నానము, రాత్రి

03



# మానవత్వంతో విద్వేషపు విష సంస్కృతి నుండి దేశాన్ని కాపాడుకుందాం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరం లాడ్జి సెంటర్ వద్ద మతసామరస్య వేదిక ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తుడు కోవా బన్ను వలికి అండగా నిలుస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేశంలో గత కొంతకాలంగా మత్తవిద్వేషపు చర్యలకు అరాచక శక్తులు పూనుకుంటున్నటువంటి నేపథ్యంలో దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడుట కొరకు లౌకిక శక్తులందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఏర్పడిన నేపథ్యంలో సోషల్ మీడియా ద్వారా ఈరోజు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అత్యంత ప్రజాదరణ పొందుతూ వలీ కి అండగా నిలవడం జరుగుతుంది. అంతేకాకుండా ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ముస్లిం బాబాకు అండగా హిందూ సహోదరుడు దీపక్ మహమ్మద్ పేరుతో జిమ్ ట్రైనరు అండగా నిలవడం దేశంలో భిన్నత్వంలో ఏకత్వం చాటి చెప్పడం గర్వించదగ్గ విషయం. గుంటూరు నగరంలోని లౌకికవాదులు ప్రజాతంత్ర వాదులు అందరూ పాల్గొని, బన్ను తిని హిందూ ముస్లింల ఐక్యతను చాటుతూ జయప్రదం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఈ విద్వేషాలకు చెక్ పెడుతూ మతసామరస్యం కాపాడుకుందాం అని దేశంలో ప్రేమ కరుణతో లౌకిక భారతదేశం కోసం పాటుపడాలని చెప్పి కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ఎం.ఎ చిష్టీ,లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు ఎం హనుమంత రెడ్డి, వై నేతాజీ ఎన్. నళినీ కాంత్ , ఐద్వా నాయకురాలు ఎల్. అరుణ ,సిఐటియు నాయకులు లక్ష్మణరావు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నీలంబరం తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయంలో ప్రశాంతమైన వాతావరణం ఉండాలి

### - శాఖా గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంధాలయాల సంస్థ చైర్ పర్సన్ వందనా దేవి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి, విద్యార్థులకు గ్రంథాలయంలో ప్రశాంత వాతావరణం కల్పించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ భీమనేని వందనాదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని వైయస్సార్ జిల్లా గ్రంథాలయాల సంస్థ శాఖా గ్రంథాలయాన్ని ఆమె సందర్శించారు. గ్రంథాలయంలోని పుస్తకాలను పరిశీలించారు. ఏఏ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి అన్ని ఉన్నాయా లేవా? అని గ్రంథాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. పారిశుధ్యం మెరుగుపరచాలని, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. గ్రంథాలయాల చైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి సొంత నియోజవర్గంలో పట్టణ గ్రంథాలయాన్ని ఆమె సందర్శించడంతో సిబ్బంది, ఇతర కూటమి పార్టీ మహిళలు వందనాదేవిని ఘనంగా సత్కరించి, సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమేష్, రజిని, విశ్రాంత గ్రంథాలయ అధికారి వాణి తదితరులు ఉన్నారు.

# రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి ఐ. శాంతి

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలంలోని యలమంద, కొండాకావూరు, పెట్రోలివారిపాలెం గ్రామాలలో రైతు సేవ కేంద్రాల సిబ్బంది రబీసీజన్ 2025- 26 లో ఈ పంట నందు నమోదు చేసిన పంట వివరాలను మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి తనిఖీ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్లో రైతులు తాము సాగు చేసిన అన్ని పంటలను కూడా తప్పనిసరిగా ఈ పంట నందు నమోదు చేసుకోవాలని రైతులకు తెలియపరిచారు. ఈనెల 25వ తారీకు ఈ పంట నమోదుకు చివరి తేదీ అని రైతులకు తెలియపరిచారు. అలాగే భూమి కలిగి ఉండి పట్టాదార్ పాస్బుక్ కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు సేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ఏపీఎఫ్ఆర్ పోర్టల్ లో రైతు వివరాలను నమోదు చేసుకొని రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందవలసిం దిగా రైతులకు తెలియపరిచారు. కేంద్ర మరి యు రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ తరపున చేపడుతున్న అన్ని సంక్షేమ కార్యక్రమా లకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య మూలాధారం అవుతుందన్నారు. మండలంలో రైతులందరూ తప్పనిసరిగా ఏపీఎఫ్ఆర్ పోర్టల్ లో రైతులు తమ యొక్క వివరాలను నమోదు చేసుకొని రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందవలసిం దిగా మండల వ్యవసాయ అధికారి ఐ. శాంతి రైతులకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయ కులు, రైతులు పాల్గొన్నారు.





# తెలుగులో తీర్పు వెల్లడి

**తెనాలి, మేజర్ న్యూస్ :** మాతృ భాష వారోత్సవాలలో భాగంగా న్యాయమూర్తి ఏకా పవన్ కుమార్ తీర్పులు తెలుగులో వెలువరించడం కొనసాగిస్తున్నారు. బుధవారం కూడా తీర్పు ఇచ్చారు. ఇదే బాటలో రెండవ అదనపు న్యాయమూర్తి పల్లగాని రాజశేఖర్ రెండవ తీర్పును తెలుగులో వెలువవరించి కక్షి దారుల మన్ననలు పొందడమే కాక సహ న్యాయమూర్తుల అభినందనలు అందుకున్నారు. మాతృభాషలో తీర్పు వెలువరించడం పట్ల పలువురు కక్షిదారులు హర్షం వ్యక్తంచేశారు.

# ఉద్యోగం కొడుకుది.. వసూళ్లు తండ్రిది

మొదటి పేజీ తరువాయి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కొడుకు డీల్ సెట్ చేస్తాడు. తండ్రి నేరుగా వసూలు చేస్తాడు. ఉద్యోగం కొడుకుది.. వసూళు తండ్రివి. విలువలు నేర్పాల్సిన తండ్రే కొడుకు తరుపున లంచాలు వసూలు చేస్తూ అడ్డంగా దొరికిన వైనమిది. నకరికల్లు మండలంలోని చేజర్ల ఎనర్జీ అసిస్టెంట్ నక్కాబోయిన నాగేంద్రబాబు తండ్రి శ్రీనివాస రావు బాధితుని వద్ద నుండి రూ.70,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని అవినీతి నిరోధక శాఖ గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ మహేంద్ర మాత్రే తెలిపారు. బుధవారం జరిగిన ఈ సంఘటనలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. చేజర్ల గ్రామంలో విద్యుత్ శాఖ ఎనర్జీ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నక్కబోయిన నాగేంద్రబాబు అదే గ్రామానికి చెందిన గుండాల యోహాన్ అనే రైతు తన పొలంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరగా అందుకు రూ. 70 వేలు లంచం డిమాండ్ చేశారు. నాగేంద్రబాబు తండ్రి శ్రీనివాస రావు ద్వారా లావాదేవీలు నడిపించాడు.నాగేంద్ర బాబు వ్యవహార శైలి, డబ్బుల డిమాండ్ తో విసిగి వేసారిన యోహాన్ విజయవాడ ఏసీబీ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు. దీంతో ఈరోజు ఏసీబీ అధికారులు కాపుకాసి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

**విద్యుత్ అధికారులకు కాసులు కురిపిస్తున్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు..**

నకరికల్లు మండలంలో అత్యధిక గ్రామాల్లో వ్యవసాయం బోర్ల పైన ఆధారపడి ఉంటుంది. ఈ బోర్లకు విద్యుత్ శాఖ నుంచి ఏర్పాటు చేసే కనెక్షన్లకు అత్యధిక డిమాండ్ ఉంది. ఒక్కో విద్యుత్ కనెక్షన్ కు సాంకేతిక అనుమతులు, స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు రూ 30,000 నుంచి రూ. 40 వేల వరకు విద్యుత్ శాఖ అధికారులు వసూలు చేస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ఈ వసూళ్లు నిత్యం జరిగేవే ఆయనా చేజర్ల గ్రామంలో జరిగిన సంఘటన అత్యాశతో పేద వర్గాల రైతులను కూడా వదలకుండా వేధించడంతోనే ఏసీబీ దాడుల వరకు వెళ్లిందని చర్చ జరుగుతుంది. మండలంలో జరిగిన విద్యుత్తు వ్యవసాయ కనెక్షన్లపై ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**అవినీతిపై 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయండి**

పల్నాడు జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేసినా,ఇబ్బంది పెట్టినా 1064 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయవచ్చని,లేదా నేరుగా గుంటూరు, విజయవాడ కార్యాలయాల్లో నైనా సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చన్నారు. అవినీతి నిరోధక శాఖ దాడులలో సీఐలు నాగరాజు, మన్మధరావు,సురేష్, ఎస్ఐలు ఉరుకుంద జయ భారత రెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికే ఎన్డీఏ కూటమి బడ్జెట్

### - రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి వేగం పెరిగింది - బీజేపీ అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర మొత్తం బడ్జెట్ 3లక్షల 32వేల 205 కోట్లు కాగా ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ రంగానికి 53.752 కోట్లు ఉచిత విద్యుత్తు రైతులకు 13.722 కోట్లు తల్లికి వందనం పథకం పేరుతో 9.668 కోట్లు స్కూల్ ఎడ్యుకేషన్ కొరకు 32 వేల 308 కోట్లు మెడికల్ అండ్ హెల్త్ కు 19.306 కోట్లు గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కొరకు.. 22.941 కోట్లు ముఖ్యంగా రాయలసీమ అభివృద్ధి కొరకు 30 వేల కోట్లు ఇలా రాష్ట్ర బడ్జెట్ను ప్రతి ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధికై ఎన్డీఏ కూటమి సర్కారులో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి అభివృద్ధి లో దూసుకు పోతున్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ పేర్కొన్నారు. గుంటూరులోని బ్రాడీపేటలో గల బీజేపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనెల 14వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద మీడియా సమావేశం ఏర్పాటు చేసి బడ్జెట్ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, ఇది ప్రభుత్వం పేదల ప్రభుత్వమని శ్రీనివాస్ తెలిపారు.. 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో ఒక రకమైన దోపిడీ పాలన సాగిందని జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్లు, కాలువలు, రైతులకు వసతులు, పశువులకు మంచినీరు కూడా ఈలేని పరిస్థితిలో గత ప్రభుత్వం ఉందని విమర్శించారు. వైఎస్ఆర్ పార్టీ గూండాలు కూటమి సర్కార్ పై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదో పట్టిస్తున్నారు.. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర బడ్జెట్ను దోపిడీదారులైన సజ్జల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి సుబ్బారెడ్డి విజయ్ సాయి రెడ్డిలు కూర్చొని రాష్ట్ర బడ్జెట్ను తన పార్టీ గూండాలకు ఏరకంగా పంచి పెట్టారో ఆలోచించేవారని ఏద్దేవా చేసారు. మీడియా సమావేశంలో భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంతేటి బ్రహ్మయ్య ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుమార్ గౌడ్ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పావని రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు పాలపాటి రవికుమార్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారావు జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ దేసు సత్యనారాయణ, జిల్లా మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విస్తృత పర్యటన

**– జూన్ నాటికి టిడ్కో గృహాలు పూర్తి చేయాలి**
**– పూర్తి చేసిన పనులకు తక్షణం బిల్లులు సమర్పించండి**

తెనాలి, మేజర్ న్యూస్ : టిడ్కో గృహాలను జూన్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించుటకు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా బుధవారం తెనాలిలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా పులే కాలనీలో 10 ఎంఎల్ డి మురుగు నీటి శుద్ధి కేంద్రం ( ఎస్టిపీ సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ను సందర్శించారు. పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సురేష్ కుమార్, తెనాలి మున్సిపల్ కమిషనర్ రామఅప్పల నాయుడు కలెక్టర్ కు ప్లాంట్ గురించి వివరించారు. అనంతరం టిట్కో గృహ సముదాయాన్ని పరిశీలించారు. 2016-17లో లే అవుట్ వేయడం జరిగిందని, 5 బ్లాకులుగా 1008 ఇళ్ళు కట్టడం జరుగుతుందని, మున్సిపల్ కమిషనర్, టిట్కో డిఇ సేతుబాబు కలెక్టర్ కు వివరించారు. 300 స్క్వేర్ ఫీట్ కు 20 వేలు లబ్దిదారుడు చెల్లిస్తే బ్యాంకు ద్వారా రూ.3.15 లక్షలు లోన్ ఇప్పించడం జరుగుతుందని, అలాగే 400 స్కేర్ ఫీట్ ఇంటికి 50 వేలు లబ్దిదారుడు కడితే రూ.3.65 లక్షలు లోన్ ఇప్పించడం జరుగుతుందని, గృహ ప్రవేశాలు చేసిన తరువాత నెల వారి ఇఎంఐలు కట్టవలసి వుంటుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ టిట్కోగృహాలు పూర్తి చేసి ఇవ్వాలనే ఉద్దేశంతో పనులు త్వరితగతిన పూర్తీ చేసేందుకు 2026 జూన్ మాసాంతానికి పూర్తీ చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం బుర్రిపాలెం రోడ్డులోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం (ఎస్ డబ్ల్యుఎం ప్లాంట్)ను పరిశీలించారు. సాలిడ్ వేస్టే మేనేజ్ మెంట్ పరిశీలించడం జరిగిందన్నారు. వర్మికంపోస్ట్ యూనిట్ ని పరిశీలించి ఒక బెడ్ లో ఎన్ని రోజులలో వర్మి కంపోస్ట్ తయారవుతుందని అడిగి తెలిసుకున్నారు. కొబ్బరి కాయలు నుండి పీచు తీసే విధానాన్ని, యంత్రాన్ని పరిలించారు. బుర్రిపాలెం అర్బన్ లే అవుట్ ను పరిశిలించి కాంట్రాక్టు లతో మాట్లాడి బేస్ మెంట్ లెవల్ లో వున్నవాటిని పూర్తి చేయాలనీ, లేఅవుట్ లో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులను ప్రోత్సాహించి ఇక్కడికి రావడానికి ప్రయత్నం చేయాలన్నారు. లే అవుట్ ఫేజ్-1లో 2885 ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని, అందులో 539 ఇళ్ళు పూర్తి అయినట్లు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్ వివరించారు. బుర్రి పాలెం రోడ్డులోని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్ పరిశీలించి అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్ధినిలు సిపిఆర్ చేయు విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఇన్ చార్జి ముసునూరు సునీల్, డిఆర్డిఎ ఇన్ చార్జి పీడి విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం రామకృష్ణ కళావేదిక వద్ద నున్న సివిఎపీ భవనంలో జిల్లా



అధికారులతో 10 సూత్రాల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఇందులో పార్కులు, జడ్పి హైస్కుల్స్ లో పూర్తి కాని ప్రహరి గోడలు, ఆట స్థలాల అభివృద్ధి, పూర్తి కానీ షాది ఖానాలు, పూర్తి కానీ కమ్యూనిటి హాల్స్ , క్రొత్త కమ్యూనిటి హాల్స్ కి ప్రపోజల్స్, కమ్యూనిటి హాల్స్ రిపెర్స్, అభివృద్ధి పనులు, బరియల్ గ్రౌండ్స్, గ్రామ పంచాయితీలలోని ఆర్ఓ ప్లాంట్స్, చినరావూరు ఐటిఐ అభివృద్ధి పనులు, పూర్తి కానీ అంగన్ వాడి స్కూల్ బిల్డింగ్స్ పనులు చేపట్టాలన్నారు. పూర్తి అయిన పనులకు బిల్లులు పంపించాలని, కొత్త వాటికీ ప్రపోజల్స్ పంపించాలని సూచించారు. తెనాలి ఇన్ చార్జి సబ్ కలెక్టర్ ఎ లక్ష్మికుమారి, తహసీల్దార్ కె వి గోపాలకృష్ణ, హౌసింగ్ డిఇ వై భాస్కర్, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ ఎస్ సి శ్రీనివాస రావు, హౌసింగ్ ఎఇ భవాని శంకర్, ఇఇ భాస్కర్ రావు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కనిపించిన నెలవంక... రంజాన్ మాసం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి
సాయంత్రం వరకు ఎలాంటి ఆహార పానీయాలు తీసుకోరాదు. నోటిలో ఊరే లాలాజలం కూడా మింగకుండా ముస్లింలు కఠోర ఉపవాస దీక్ష పాటిస్తారు. సాయంత్రం వేళ మగ్రిబ్ నమాజ్ కు ముందు ఇఫ్తార్ ను ఖర్జూర, ఇతరత్రా ఫలాలతో విరమిస్తారు.

### ఉపవాసాలు ఇలా...

రంజాన్ మాసాన్ని మూడు భాగాలుగా వర్గీకరిస్తారు. మొదటి పది రోజులు దైవ కారుణ్యానికి ప్రతీక. తర్వాత పది రోజులు క్షమాభిక్షకు ప్రతీక. చివరి పది రోజులు నరకం నుంచి విముక్తికి ఉపకరిస్తాయని దైవ ప్రవక్త మొహమ్మద్ (స. అ. సం) అభివర్ణించారు.

### మాచవరం తురకపాలెం గ్రామం మొత్తం ముస్లింలే

మాచవరం మండలంలోని ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు గురువారం నుండి ప్రారంభిస్తారు. మాచవరం మండలంలోని మత గురువులు షేక్ అబ్దుల్లా మాచవరం, షేక్ హనీఫ్ పిన్నెల్లి, షేక్ నఫీర్ తురకపాలెం, షేక్ జాబేర్ వేమవరం,రంజాన్ అంటే కేవలం 30 రోజుల ఉపాసదీక్షల పట్టి కాదు అది మనిషిలోని స్వార్ధాన్ని కలిగించి మానవత్వాన్ని పర్మిలింప చేసే ఒక పవిత్ర యజ్ఞం. ఆకలి విలువలు తెలుసుకుంటూ పేదవాడి కన్నీరు తుడిచే ఈ క్రమ శిక్షణాయత ప్రయాణం ముస్లింలను మహోన్నతులుగా

### ఐదు స్తంభాల ఆత్మీయ బంధం...

ఇస్లాం ధర్మం ఐదు మౌలిక సూత్రాలపై నిర్మించబడింది. దైవం ఒకటేనని నమ్మడం (కలిమా), నమాజ్, పేదలకు సహాయం చేయడం (జకాత్), ఉపవాసం (రోజా), స్తోమత ఉంటే చేసే హజ్ యాత్ర ఈ సూత్రాలు మనిషిని ఆధ్యాత్మికంగా పరిపుష్టం చేస్తూ సమాజంలో సమానత్వాన్ని ప్రేమను పెంపొందిస్తాయి.

### రోజా దైవాదేశం...



లోకానికి మార్గదర్శనం చేసే పవిత్ర ఖురాన్ ఈ మాసంలో అవతరించింది. ఈ 30 రోజుల క్రమశిక్షణ మనిషిని ఆజ్ఞాత్మకంగా కొత్త పుం తలు తొక్కించి ఉన్నతమైన జీవన శైలిని అలవరిస్తుంది.

**షేక్ అబ్దుల్లా ,మత గురువు**

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి



చేయనున్న ప్రజా వేదికను సర్వాంగ సుందరంగా సిద్ధం చేయాలన్నారు. ప్రజా వేదిక ప్రాంగణంలోనే ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన స్టాల్స్‌ను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని, అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నా రు. అధికారు లందరూ క్షేత్రస్థాయిలో నిమగ్నమై పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ కృతిక శుక్లా ఈ సందర్భంగా పునరుద్ఘాటిం చారు. ఈ సమావేశంలో జిల్లా ఏరియా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజినల్ అధికారిణి నజీరా బేగం, ఆసుపత్రి సూపరింటెం డెంట్ దయానిధి, ఏపీ ఎం.ఎస్.ఐ.డి.సి అధికారి హనుమంతరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జనన, మరణాలు జరిగిన 21 రోజులలోపే నమోదు చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి
కె.మయూర్ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనన, మరణాలు 21 రోజులలోపు నమోదు చేసుకోకుంటే రూ.25 అపరాధ రుసుంతో 30 రోజులలోపు చేసుకోవచ్చ న్నారు. సంవత్సరంలోపు నమోదు చేసుకోవాలంటే రూ.250 అపరాధ రుసుంతోపాటు, జిల్లా జనన మరణ రిజిస్ట్రార్ అనుమతి పొందాలన్నారు. సంవత్సరం తర్వాత నమోదు చేయాలంటే జిల్లా మేజిస్ట్రేట్ లేదా ఆర్డీఓ వారి వ్రాత పూర్వక అనుమతి, రూ.5వందల అపరాధ రుసుంతో మాత్రమే నమోదుకి అవకాశం ఉందన్నారు. అలాగే బిడ్డ పుట్టిన రోజు నుండి 1 సంవత్సరంలోపు బిడ్డ పేరుని ఉచితంగా నమోదు చేసుకోవచ్చని, 1 సంవత్సరం తర్వాత అయితే రూ.250 అపరాధ రుసుం చెల్లించాలని తెలిపారు. కనుక నగర ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జనన, మరణ నమోదులు నిర్దేశిత కాలంలో చేసుకోవాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి తెప్పోత్సవము





మొదటి పేజీ తరువాయి
గం.10.30కి ధ్వజావరోహణము తదితర శైవాగమ క్రతువులు దేవస్థాన స్థానాచార్యులు, పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు పర్యవేక్షణలో నిర్వహించినారు. ఉదయం పెదకాకాని పుర వీధులలో ఆశ్వ వాహనముపై గ్రామోత్సవము మేళతాళముల నడుమ అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామెత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము ప్రత్యేక పూల అలంకరణతో ఏర్పాటు చేసిన హంస వాహనముపై దేవస్థాన ఉత్తర భాగమున గల తటాకము నందు అత్యంత వైభవోపేతముగా వివిధ శాఖల సహాకారముతో నిర్వహించినారు. తెప్పోత్సవము నందు ఆలయ అర్చక స్వాములు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరము శ్రీ స్వామి వారి ఉత్సవములను ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన తెప్పోత్సవ వేదికపైకి తీసుకు వచ్చి అత్యంత వేడుకుగా శ్రీ స్వామి, అమ్మవార్లను మేళతాళములు, వేదమంత్రాల నడుమ హంస వాహనముపై తెప్పోత్సవము నిర్వహించినారు. తెప్పోత్సవము నందు రెవిన్యూ, పోలీసుశాఖ, అగ్నిమాపకశాఖ, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్నొన్నారు. తెప్పోత్సవము నంధు సాంస్కృతిక కార్యక్రమములు శ్రీ ప్రణవం ఆర్ట్స్ అకాడమీ, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యము, శ్రీ నాగరాజు కోలాటం భజన మండలి, కంకిపాడు వారిచే కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేసినారు. భక్తులకు పులిహోర తదితర ప్రసాదములు భక్తులకు పంపిణీ చేసినట్లు ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములలో చివరిరోజు గురువారం శ్రీ భ్రమరాంబ అమ్మవారు పుష్పశయ్య అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారని, ఉదయం సుప్రభాతసేవ, హారతులు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, మహానివేదన, సాయంత్రం గం.4.00 నుండి అర్చక మరియు వేదసదస్యము జరుగునని, ఆనంతరం పంచహారతులు, ద్వాదశ ప్రదిక్షణములు, పుష్పశయనోత్సవము, ఫలప్రదానములు, దంపతులకు తాంబూలములు, పవళింపు సేవలతో మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో పరిసమాప్తం ఆగునని ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు.

# మల్లికార్జునరావుకు పలువురు సంతాపం



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ తోట లక్ష్మీ కుమారి భర్త తోట శివ మల్లికార్జున రావుకు (68) పలువురు నేతలు అభిమానులు ఘనంగా సంతాపం తెలిపారు. గుంటూరు మండలం లాలుపురం గ్రామానికి చెందిన ఆయన మంగళవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, లాలుపురం గ్రామస్తులు పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. బుధవారం ఉదయం లాలుపురం మల్లికార్జున రావు స్వగృహం నుంచి అంతిమయాత్ర నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టి కృషి

**– ప్రభుత్వానికి రూ.56.90 కోట్ల బడ్జెట్ అంచనాతో ప్రతిపాదన.**

**– జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ భీమనేని వందనాదేవి.**



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ గా భీమనేని వందనా దేవి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వందనా దేవి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ లు, ఇతర దాతల సహకారంతో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. గ్రంథాలయాలకు మంచి భవనాలు ఏర్పాటు చేయడం, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులోకి తీసుకువచ్చి ఎక్కువ మంది ముఖ్యంగా పేద వర్గాలు, గ్రంథాలయ సేవలు వినియోగించుకుంటున్నారికి ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రంథాలయాలలో ఇంటర్నెట్ వంటి సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు యోచిస్తున్నామని అన్నారు. గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం 2025 – 26 ఆర్థిక సంవత్సరంలో రూ.56.90 కోట్ల బడ్జెట్ అంచనాలతో ప్రతిపాదనలను ఆమోదించింది. చుందూరు శాఖా గ్రంథాలయంకు రూ.6.50 లక్షలు, గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రూ.60 లక్షలు, తెనాలి గ్రేడ్–1 శాఖా గ్రంథాలయంకు రూ.23.50 లక్షలు, నిడుబ్రోలు శాఖా గ్రంథాలయంకు రూ.10.50 లక్షలు, వట్టిచెరుకూరు శాఖా గ్రంథాలయంకు రూ.12 లక్షలు, తాడికొండ శాఖా గ్రంథాలయంకు రూ.26 లక్షలు, చిలకలూరిపేట శాఖా గ్రంథాలయంకు రూ.13.93 లక్షలు, నరసరావుపేట శాఖా గ్రంథాలయంకు రూ.13.60 లక్షలు, సత్తెనపల్లి శాఖా గ్రంథాలయంకు రూ.6.10 లక్షలు, ఈపూరు శాఖా గ్రంథాలయంకు రూ.12.50 లక్షలు, గురజాల శాఖా గ్రంథాలయంకు రూ.18.50 లక్షలు, మాచర్ల శాఖా గ్రంథాలయంకు రూ.17.30 లక్షలు, అమరావతి శాఖా గ్రంథాలయంకు రూ.19 లక్షలుతో ఆధునీకరించుటకు తయారు చేసిన అంచనాలను ఆమోదించింది. వివిధ గ్రంథాలయాల పరిధిలో ఉన్న వాణిజ్య సముదాయాలను అద్దెలకు టెండర్ల ప్రాతిపదికన ఇచ్చుటకు ఆమోదించింది. ఇతర పరిపాలన, నిర్వహణ పరమైన అంశాలకు సంబంధించిన ప్రతిపాదన అంశాలను కూడా ఆమోదించింది. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఎజెండా వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు కె.ఆంజనేయులు, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, డివిజనల్ పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ముస్లింలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**– నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా గుంటూరు నగరంలోని మసీదుల వద్ద పక్కాగా ఏర్పాట్లు చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ చాంబర్ లో ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులతో రంజాన్ పండుగ సందర్భంగా మసీదుల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని మసీదులు, ఈద్గాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని, రంజాన్ నెలలో వ్యర్థాల సేకరణ కోసం అదనపు సిబ్బందిని కేటాయించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని సూచించారు. మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లడం, యాంటీ లార్వా ఆపరేషన్లను ముమ్మరం చేయాలని ప్రజారోగ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నగరంలో రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే హలీం సెంటర్లకు తాత్కాలిక ట్రేడ్ లైసెన్సులు జారీ చేయాలని, అదే సమయంలో ఆహార నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని ఎస్ఎస్ లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయా సెంటర్లలో వచ్చే వ్యర్థాలను కమర్షియల్ ఏజన్సీల ద్వారానే సేకరణ జరగాలన్నారు. మసీదులకు వెళ్లే ప్రధాన రహదారుల్లో వీధి దీపాలు వెలిగేలా చూడాలని, ఎక్కడైనా మరమ్మతులు ఉంటే తక్షణమే పూర్తి చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరిగేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, విఏఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, బయాలజిస్ట్ శేషయ్య, ఈఈ విష్ణు, ఎస్ఎస్ లు రాజేష్, ఐజాక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి తిరునాళ్లకు భారీ ఏర్పాట్లు



**దుర్గి మేజర్ న్యూస్:** దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో జరగనున్న శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం తిరునాళ్లకు సంబంధించిన గోడ ప్రతులు, ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన, వేలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ పరిసరాల్లో భద్రతా చర్యలను బలోపేతం చేయాలని,



అవసరమైన అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఆదిశేషు నాయుడు, ఆలయ ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. తిరునాళ్లను ఘనంగా నిర్వహించి, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు.

## భస్మ బుధవారం ప్రార్థనలు ప్రారంభం

## ముటుకూరులో లెంట్ దినాల ఆరంభం



**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో భస్మ బుధవారం సందర్భంగా 40 రోజుల లెంట్ ప్రార్థనలు బుధవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రైస్తవ సంప్రదాయం ప్రకారం యేసు క్రీస్తు వారు 40 రోజుల పాటు శ్రమలు అనుభవించి సిలువ వేయబడి, అనంతరం పునరుత్థానం పొందిన ఘట్టాన్ని స్మరించుకుంటూ క్రైస్తవులు ఈ లెంట్ కాలాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పాటిస్తారు. ఈ సందర్భంగా ముటుకూరు పారిస్ లూథరన్ చర్చి పాస్టర్ కటికల ఏసురత్నం మాట్లాడుతూ, లెంట్ దినాల్లో క్రైస్తవులు ఉపవాసాలు, సిలువ ధ్యాన ప్రార్థనలు నిర్వహిస్తూ ఆత్మపరిశుద్ధి సాధించేందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. ఈ 40 రోజుల పాటు శుభకార్యాలు, గృహప్రారంభోత్సవాలు వంటి వేడుకలను నిర్వహించరని ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా క్రైస్తవులు యేసు ప్రభువు వారి శ్రమల దినాలను స్మరించుకుంటూ నియమ నిబంధనలతో ఈ పవిత్ర కాలాన్ని పాటిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సంఘ డెలిగేటు యేసయ్య, పెద్దలు, మహిళలు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పులిమేళ అన్నారావు, సురేష్, వసంత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**మాచవరం, మేజర్ న్యూస్:** మండలంలోని మల్లవోలు,కొత్తగనేస్సునిపాడు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమములో భాగంగా మండల వ్యవసాయ అధికారి కె.రామమ్మ మాట్లాడుతూ రైతులందరూ పదకొండు అంకెల విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలి .ప్రభుత్వ పథకాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రాయతీలపై అందించే వ్యవసాయ పనిముట్లు,మట్టి పరీక్షలు,ఇతర కేంద్ర పథకాలు వర్తించాలి అంటే రైతులు తప్పనిసరిగా విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలి అన్నారు . రైతులకు ఎన్ని సర్వే నంబర్స్ ఉన్నా వాటి అన్నిటికీ ఒకే ఫార్మర్ ఐడీ నీ జారీచేయనున్నారు. దీనికి గను రైతులు పట్టాదారు పాస్ బుక్,ఆధార్కార్డ్, భూమి హక్కు పత్రం,పాటు ఆధార్ నంబర్ కు అనుసంధానం అయిన ఫోన్ నంబర్ తీసుకుని రైతు సేవ కేంద్రం లో వి ఏ ఏ, వి హెచ్ ఏ లను సంప్రదించగలరు అని ఆమె తెలిపారు.

## నేటి నుండి శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు




**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి బాలాజీ రావు పేటలో అయ్యప్పపురం నందు ప్రధాన అయ్యప్ప దేవాలయం ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు గురువారం అంకురార్పణ ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన నిర్వహకులు దుర్భా హరిబాబు తెలిపారు. సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయని గురువారం నుండి 27 వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలలో ప్రతి రోజు సాయంత్రం రోజు కొక వాహనంపై అమ్మవారు అయ్యావారు పట్టణ పురవీధులలో ఊరేగుతారని, విశేష పూజలు అభిషేకాలు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాలలో భక్తులు వేలాదిగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాల కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కి వార్షిక శాంతి కల్యాణం జరుగుతుందని, వచ్చే నెల 2 న పౌర్ణమి దుర్గమ్మ తిరునాళ్లు, పాల కావిళ్ళు, పొంగళ్ళు, కళా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. వేలాది మందికి అన్న ప్రసాద్ వితరణ జరుగుతుంది దుర్భా హరిబాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దుర్భా నరసింహ, చెక్కా శ్రీను, డాక్టర్ శ్రీను, మహిళా మండలి సభ్యురాలు నాగలక్ష్మి పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు కార్డుల ఆన్ లైన్ నమోదు ప్రారంభం

## వ్యవసాయ అధికారి వై. అమిర్ రెడ్డి పిలుపు



**దుర్గి మేజర్ న్యూస్:** దుర్గి మండలంలో రైతు గుర్తింపు కార్డుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని మండల వ్యవసాయ అధికారి వై. అమిర్ రెడ్డి తెలిపారు. గత మంగళవారం నుండి ప్రారంభమైన ఈ నమోదు కార్యక్రమం నాలుగు రోజుల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు వ్యవసాయ పథకాల లబ్ధి రైతులకు సకాలంలో అందేందుకు రైతు గుర్తింపు కార్డు ఎంతో అవసరమని ఆయన వివరించారు. అందువల్ల మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను తప్పకుండా నమోదు చేయించుకోవాలని సూచించారు.రైతులు తమ ఆధార్ కార్డు, పొలం పాస్‌బుక్ మరియు ప్రస్తుత మొబైల్ ఫోన్ నంబర్‌ను తీసుకుని సమీప గ్రామ సచివాలయంలోని సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అవసరమైన పత్రాలతో వెళ్లి ఆన్ లైన్ నమోదు పూర్తి చేసుకుంటే భవిష్యత్‌లో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా పొందవచ్చని తెలిపారు.మండలంలోని అన్ని రైతులు నమోదు ప్రక్రియను గడువులోగా పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి వై. అమిర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గురుకులాలు పేదల ఆశా కిరణాలు

- కార్డ్స్ బాలబాటల ద్వారా గురుకుల ప్రవేశానికి ప్రోత్సాహం
- నమూనా ప్రశ్నాపత్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- కార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్



సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : గురుకులాలు.. పేదవర్గాల ఆశా కిరణాలని,చదువు "కొన"లేని వారికి కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా చదువుకునేందుకు సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు వరమని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్జీవో హోమ్ లో గురుకుల ప్రవేశాలకు సంబంధించిన నమూనా ప్రశ్న పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో హోం అధ్యక్షులు పెండం మణిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళ్లూరి మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా సంస్థ బాలబాట కేంద్రాలను నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోనే పేద వర్గాల చిన్నారులను గురుకుల పాఠశాలలో చేర్పించేందుకు అవసరమైన అవగాహన, శిక్షణ, ప్రవేశ పరీక్షకు అవసరమైన నమూనా ప్రశ్నాపత్రాలను పంపిణీ చేస్తుందన్నారు. గురుకులంలో ఐదో తరగతిలో చేరిగితే ఇంటర్మీడియట్ వరకు తల్లిదండ్రులతో సంబంధం లేకుండా, ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఎన్జీవో హోం అధ్యక్షులు పెండెం మణిరావు మాట్లాడుతూ పేద వర్గాల విద్యార్థులను గురుకులంలో చేర్పించేందుకు కార్డ్స్ లాంటి సంస్థలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. సంస్థ అందిస్తున్న నమూనా ప్రశ్నాపత్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో ఎన్ఆర్ఐ విద్యార్థుల ప్రతిభ



తెనాలి, మేజర్ న్యూస్ : ఈనెల 16వ తేదీ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ తొలివిడత ఫలితాలలో తెనాలి ఎన్నారై కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయభేరి మోగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. జాతీయస్థాయిలో 99.41, పట్టణ స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. ఆర్ నందిత ,సరోజ వీరితోపాటు పి వికాస్ 99.32, చరణ్ ఆర్య 98.04 ఏ నరేందర్ నాయుడు 97.7 ఎం మధు వర్షిని 96.87 శాతాన్ని సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు 90% పైగా 19 మంది సాధించారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల సీఈఓ ఉమామహేశ్వరరావు అభినందించి, సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే కృష్ణారెడ్డి, ఎస్ శివ నారాయణ, పి కిషోర్ బాబు, కె సురేష్ బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లాజర్ బాబు, స్కూల్ డీన్ పి కిషోర్ బాబు పాల్గొన్నారు.

## స్వర్ణ వార్డు కార్యాలయంను పరిశీలించిన కలెక్టర్



గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం రహదారి సమీపంలోని ఎన్ ఎస్ పీ కెనాల్స్ క్వార్టర్స్ లోని 83,84 స్వర్ణ వార్డు కార్యాలయంను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. స్వర్ణ వార్డులో రికార్డులు పరిశీలించి, వార్డు పరిధిలో జరుగుతున్న యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా అందించాలని అన్నారు. కార్యాలయం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తహశీల్దారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మసీదుల వద్ద పరిశుభ్రతకు చర్యలు తీసుకోండి



తెనాలి, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం గురువారం నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా పట్టణంలో మసీదుల వద్ద పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ మొగల్ అహ్మద్ బేగ్ మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధికకు విజ్ఞప్తి చేశారు. ముస్లిం అత్యంత భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం ఆచరిస్తారని తెలిపారు. నమాజు నిమిత్తం మసీదులకు వేలాది మంది ముస్లిం సోదరులు వస్తుంటారని ఈ నేపథ్యంలో మసీదుల వద్ద పరిశుభ్ర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమెకు వినతి పత్రం అందజేశారు.

## విద్యుత్ షాక్ తగిలి గుర్తుతెలియని వ్యక్తి మృతి



వేమికొండూరు, మేజర్ న్యూస్: విద్యుత్ షాక్ తగిలి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన వేమికొండూరు మండల పరిధిలోని పేరేచర్ల జంక్షన్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. వేమికొండూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పేరేచర్ల జంక్షన్ నరసరావుపేట రోడ్డు రోడ్డులోని పొగాకు కంపెనీ ఎదురుగా గల బ్రిక్స్ కంపెనీలో విద్యుత్ షాక్ తగిలి గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు పోలీసులు తెలిపారు. మృతుని వయసు 30-35 సంవత్సరాల మధ్య ఉంటుందన్నారు. మృతినీ ఆచూకీ తెలిసినవారు 8688831380 నంబర్లలో సంప్రదించాలని ఎస్సై ఖాజీబాబు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి రూ. 1,01116 ల విరాళం



నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : నరసరావుపేట ఇస్సాపాలెం లోని ప్రముఖ ప్రసిద్ధిగాం చిన శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం బుధవారం 2 వ వార్డు మాజీ టీడీపీ కౌన్సిలర్ కోవూరు బాబు ఆధ్వర్యంలో నరసరావుపేట గ్రామస్తులు, పులుపుల వీరాంజ నేయ సహిత యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ నిర్మాణ వైస్ ప్రెసిడెంట్ కోవూరు శివ శ్రీనుబాబు ధర్మపత్ని సుజాత ల కుమారులు రేవంత్ బాలయోగా నంద్, విష్ణు ఆలయ నిర్మాణం నిమిత్తం 1,01,116/- రూల నగదుని ఆలయ కార్యనిర్వ హణాధికారిని నల్లబోతు మాధవి కి అందజేశా రు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లబోతు మాధవి మాట్లాడుతూ ఆలయ పునః నిర్మాణా నికి తమ వంతు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# వినుకొండ చెక్‌పోస్ట్ సెంటర్‌లో బహిరంగ డ్రైనేజీ ప్రమాదం





వినుకొండ మేజర్ న్యూస్: వినుకొండ పట్టణంలోని మార్కాపురం రోడ్డులో ఉన్న చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద ప్రధాన డ్రైనేజీ కాలువ బహిరంగంగా ఉండటం ప్రజలకు ప్రాణాపాయం కలిగిస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బుధవారం సిపిఐ నాయకులు ఘటనాస్థలాన్ని పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. మున్సిపాలిటీ అధికారులు ఇటీవల డ్రైనేజీ పూడికలు తొలగించినప్పటికీ, కాలువపై రక్షణ మూతలు ఏర్పాటు చేయకపోవడంతో స్థానిక నివాసితులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు అడుగుల వెడల్పు, ఐదు అడుగుల లోతు గల ఈ కాలువను దాటకుండా మార్గం లేకపోవడంతో ప్రజలు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. స్థానికులు అధికారులను సంప్రదించగా "మూతలు మీరే వేసుకోవాలి" అనే సమాధానం ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన సిపిఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల మంచిదేనని, అయితే ప్రజల రాకపోకల భద్రత కూడా మున్సిపాలిటీ బాధ్యతేనని స్పష్టం చేశారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. తక్షణమే డ్రైనేజీపై రక్షణ మూతలు ఏర్పాటు చేయాలని, లేకపోతే జరిగే ప్రమాదాలకు మున్సిపాలిటీ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పరిశీలనలో పార్టీ నాయకులు చీరాల అంజయ్య, షేక్ మస్తాన్, ఎస్.కె. కిషోర్, షేక్ నజీర్, దుర్గారెడ్డి, తోట నరసింహారావు, బొట్టు శీను, షేక్ నాగూర్, నర్రా వెంకటరత్నం, బ్రహ్మేంద్ర, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరు ఏపీఎఫ్ఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

నకరికల్లు రూరల్ మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా నకరికల్లు మండలంలోని చీమలమర్రి, కండ్లగుంట రూపనిగుంట్ల, దేచవరం గ్రామాల్లో రైతు సేవ కేంద్రాల సిబ్బంది రబీసీజన్ 2025 - 26 లో ఈ పంట నందు నమోదు చేసిన పంట వివరాలను సూపర్ చెక్ తనిఖీల్లో భాగంగా మండల వ్యవసాయ అధికారి తనిఖీ చేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నకరికల్లు మండలంలో రబీ సీజన్లో రైతులు తాము సాగు చేసిన అన్ని పంటలను కూడా తప్పనిసరిగా ఈ పంట నందు నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈనెల 20వ తారీకు ఈ పంట నమోదుకు చివరి తేదీ అని రైతులకు తెలియపరి చారు. అలాగే భూమి కలిగి ఉండి పట్టాదార్ పాస్బుక్ కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు సేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించి అప్ఫర్ పోర్టల్ లో రైతు వివరాలను నమోదు చేసుకొని రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందవలసిం దిగా రైతులకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ తరపున చేపడుతున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య మూలాధారం అవుతుందన్నారు. నకరికల్లు మండలంలో రైతులందరూ తప్పనిసరిగా ఏపీఎఫ్ఆర్ పోర్టల్ లో రైతులు తమ యొక్క వివరాలను నమోదు చేసుకొని రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందవలసిందిగా మండల వ్యవసాయ అధికారి రైతులకు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.



# ప్రజలను మభ్య పెడుతున్న అవాస్తవాల బడ్జెట్

## - రిటైర్డ్ ఐఏఎస్ డా॥ పి.వి. రమేష్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధిలను విస్మరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ అవాస్తవాలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరి డాక్టర్ పి.వి.రమేష్ పేర్కొన్నారు. బుధవారం విజయవాడలోని దాసరి భవన్ లో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న డాక్టర్ పి.వి.రమేష్ ప్రసంగిస్తూ బడ్జెట్ లో పేర్కొన్న కేటాయింపులకు వాస్తవిక వ్యయాలకు పొంతన ఉండటం లేదని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా కేవలం 5 శాతం మాత్రమే రాష్ట్ర ఆదాయము పెరుగుతూ 88 వేల కోట్లకు చేరిన రాష్ట్ర ఆదాయం నేటి బడ్జెట్ లో పేర్కొనట్లు లక్ష 25 వేల కోట్లకు ఎలా చేరుతుందని ప్రశ్నించారు. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ రూపాలలో గణనీయంగా అప్పులు చేస్తుందని, రాష్ట్ర అప్పులు దాదాపు 14 లక్షల కోట్లకు చేరి అప్పుల ఊబిలోకి ప్రవేశించిందని, నేటి బడ్జెట్ లో మరో లక్ష కోట్ల రూపాయల రుణాలను ఈ ఏడాది పొందాలని పేర్కొనడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3 శాతానికి మించి అప్పులు చేయరాదని 16వ ఫైనాన్స్ కమిషన్ స్పష్టం చేసిందని, గతంలో ఇస్తున్న రెవెన్యూ లోటును నేడు భర్తీ చేయడం లేదని, ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వంపై 4 వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. మాజీ ఐఏఎస్ అధికారి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ కుమార్ జి.ఎస్.ఆర్.కె.ఆర్. వైయస్సార్ సిపి సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు, జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గణనీయంగా పడిపోతున్న స్థితిలో ధరల స్థిరీకరణ నిధి కోసం కేవలం 5 వందల కోట్లు మాత్రమే కేటాయించడం బాధాకరమన్నారు. 4 వేల కోట్ల రూపాయలతో 4 లక్షల ఎకరాలకు నీరు అందించే వెలుగొండ ప్రాజెక్ట్ ను పూర్తి చేయడానికి కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించడం దురదృష్టకరమన్నారు. మాజీ ఎమ్మెల్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ నేటి బడ్జెట్ సమ్మిళత వృద్ధికి, అసమానతల తగ్గింపుకు తోడ్పడే విధంగా లేదని, 60 శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత దక్కలేదన్నారు. రిటైర్డ్ ఐ ఆర్ ఎస్ అధికారి,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి దేవీ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జాతీయ సభ్యులు నరహరశెట్టి నరసింహారావు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు వినయ్ కుమార్, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# టిసిఎస్ కంపెనీకి వాగ్దేవి డిగ్రీ విద్యార్థులు ఎంపిక

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ టిసిఎస్ నిర్వహించిన ప్లేసెమెంట్స్ లో వాగ్దేవి డిగ్రీ విద్యార్థులు 5 గురు వరుసగా మల్లవరపు రత్నకుమారి, పల్లె పోగు రిబకా, షేక్ షహనాజ్, పటాన్ మహమ్మద్ ఫారూక్ ఖాన్, షేక్ ఉమర్ లు ఉద్యోగాలకు ఎంపికైనారని కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. కంపెనీ ప్రతినిధులు మొత్తం మూడు రౌండ్స్ నిర్వహించిన ఇంటర్వ్యూలలో వరుసగా ఆన్లైన్ ఎక్సమ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, హెచ్ఆర్ రౌండ్స్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేసారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ట్రైనింగ్ పూర్తి అయిన తరువాత 2.40 లక్షల నుండి 3 లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందని, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు వెంటనే జాబ్స్ లో చేరతారని తెలిపారు. ప్రథమ సం. నుండే విద్యార్థులకు ప్లేస్ మెంట్ సెల్ ద్వారా క్యాంపస్ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో శిక్షణ ఇవ్వడం ద్వారా మా విద్యార్థులు వివిధ ఎన్ఎంసి కంపెనీలలో ఎక్కువ సంఖ్యలో ఉద్యోగా లు సాధిస్తున్నారని, మా కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న 200 మంది పైగా విద్యార్థులు ఈ డ్రైవ్ కు హాజరయ్యారని,



ఈ సంవత్సరం 100% ఉద్యోగాలు కల్పించా లనే సంకల్పంతో యాజమాన్యం ఉన్నారని కళాశాల సెక్రటరీ & కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల చైర్మన్ కాట్ల రామ కోటేశ్వరరావు, కళాశాల డైరెక్టర్స్ ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## విద్యార్థుల విజయానికి తోడుగా పులిమెల మాణిక్యం ప్యాడ్లు, పెన్నులు అందజేత



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామం ఎస్సీ కాలనీలో 10వ తరగతి విద్యార్థులకు ఉత్సాహవంతమైన ప్రేరణా కార్యక్రమం నిర్వహించారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పెద్దలు ఆకాంక్షించారు. 10వ తరగతి విద్య జీవితంలో తొలి కీలక మెట్టని పేర్కొంటూ, గురువులు బోధించిన విద్యకు గౌరవంగా, తల్లిదండ్రుల ఆశలకు తగిన విధంగా, పుట్టిన ఊరికి కీర్తి తీసుకురావాలన్నారు. ముటుకూరును రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పులిమెల మాణిక్యం సహకారంతో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. లూథరన్ చర్చి సంఘ కాపరి కటికల ఏసుదానం చేతుల మీదుగా విద్యాసామగ్రి అందజేయడం జరిగింది. పులిమెల మాణిక్యం మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుంటే విజయం ఖాయం అని చెప్పారు. కష్టపడి కాకుండా ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు హితవు పలికారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి కటికల ఏసుదానం, పాస్టర్ అమ్మ మరియమ్మ, సంఘం డెలిగేట్ మాచర్ల యేసయ్య, ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల జార్జి, మాజీ డెలిగేట్ కుక్కమూడి ప్రసాద్, పులిమెల వెంకయ్య, మాచర్ల సామ్యేలు, పిసిసి సభ్యులు పులిమెల సిద్దు, మాచర్ల లూకయ్య, కుక్కమూడి యలమంద, మాచర్ల ఆనందరావు, పులిమెల చంద్రబాబు, మాచర్ల పున్నారావు, మాచర్ల సామేలు, మాచర్ల దేవదానం, మాచర్ల రామ్ చరణ్, పులిమెల ప్రసాద్, పులిమెల మరియకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరికిపూడిశాల ప్రాజెక్టుపై స్పష్టమైన ప ప్రకటన చేయాలని కోరిన కిసాన్ సంఘ అధ్యక్షుడు

**వినుకొండ మేనేజర్ న్యూస్ :** వినుకొండలో జరిగిన సమావేశంలో వరికిపూడిశాల ప్రాజెక్టు అమలుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని రైతు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 21న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినుకొండ పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ డిమాండ్ ప్రాధాన్యం సంతరించుకుంది. అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు తోట ఆంజనేయులు మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా ప్రజలు పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రాజెక్టు పనులు ప్రారంభం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి తర్వాత విస్మరించడం రాజకీయ పార్టీలకు అలవాటైందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాల్ మాట్లాడుతూ, ప్రాజెక్టు పూర్తయితే లక్ష ఎకరాలకు సాగునీరు, వంద గ్రామాల చెరువులకు తాగునీరు అందుతుందని తెలిపారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపాటి రాము మాట్లాడుతూ, పల్నాడు జిల్లాలో భూగర్భజలాలు




1300 అడుగుల లోతుకు పడిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. సమావేశంలో వివిధ రైతు, కార్మిక, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు వినుకొండలో భారీ బందోబస్తు ఎస్పీ పర్యవేక్షణ



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఈ నెల 21న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినుకొండ పర్యటన నేపథ్యంలో పట్టణంలో భద్రతా ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న సభల కోసం అధికారులు పలు ప్రాంతాలను పరిశీలించి ఏర్పాట్లను ఖరారు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు ఎన్ఎస్పి గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న ప్రజాదర్బార్ వేదికను పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే స్థలంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని గుర్తించి అక్కడి ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో భద్రతా చర్యలపై సూచనలు ఇచ్చారు. ఎస్పీతోపాటు ఆర్డీవో మధులత, తహసిల్దార్ ఎం. సురేష్ నాయక్, పట్టణ సీఐ ప్రభాకర్, రూరల్ సీఐ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేల్స్ ఆఫీసర్స్, పెట్రోలు బంకుల అసోసియేషన్లతో జేసీ సమీక్ష



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా లోని ఐఓసీ, హెచ్ పీసీ, బీపీసీ, జియో, నయారా సేల్స్ ఆఫీసర్స్, పెట్రోలు బంకుల అసోసియేషన్ వారితో గుంటూరు జాయింట్ కలెక్టర్ శ్రీ అశుతోష్ శ్రీవాస్తవ ఛాంబర్ లో బుధవారం సమావేశం నిర్వహించారు. వారి ఆయిల్ ట్యాంకర్ లకు, చిన్న మొబైల్ బౌజర్లకు ఖచ్చితంగా నిబంధనల మేరకు అనుమతులు. పొందివుండాలని, ఫారం ఏఫ్ లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. అలాగే అన్ని పెట్రోల్ బంకుల్లో విలువ నియోగదారులకు అందుబాటులో ఉంచవలసిన కనీస సదుపాయాలైన త్రాగునీరు, సౌచలయములు, గాలి పెట్టు మెషిన్ మొదలగునవి ఉండునట్లుగా చూడమని ఆదేశించుయున్నారు. ఈ సమావేశమునకు జిల్లా పౌరసరఫరా అధికారి, సిబ్బంది హాజరు అయివున్నారు.

## ముంపు బాధితులకు రెండో విడత పరిహారం అందించాం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** బెల్లంకొండ మండలం ఎమ్మాజిగూడెం ముంపు బాధితుల 15 ఏళ్ళ వ్యధను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వినిపించారు. 2004లో ముంపు గ్రామంగా ప్రకటించి 2009 లో మొదట విడత 96 ఇళ్ళను తీసుకుని పరిహారాన్ని చెల్లించడం జరిగిందన్నారు. 2010 లో జీఓ నంబర్ 27 ద్వారా 129 కుటుంబాలను బాధిత కుటుంబాలుగా ప్రకటించి రెండవ విడత పరిహారాన్ని చెల్లించడం జరిగిందన్నారు. 129 కుటుంబాల్లోని 247 మంది 18 సంవత్సరాలు దాటిన వారికి పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉందని గత ప్రభుత్వంలో ఈ ఫైల్ ను కోల్డ్ స్టోరేజ్ లో పడేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫైల్ ను వెలికి తీసి అన్నీ శాఖలకు పంపించామన్నారు. చివరిగా ఆర్థిక శాఖ వద్ద ఈ ఫైల్ ఉందని దీని పై కూటమి ప్రభుత్వం స్పందించి బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. కూలిపనులు చేసుకుంటూ బ్రతికే వారు జీవనాధారం కోల్పోయి ఇబ్బంది పడుతున్న బాధితులను ఆదుకోవాలని కోరారు.

# తలసీల చంద్రశేఖర రావు పార్థవ దేహానికి నివాళులు అర్పించిన అంబటి. మురళీకృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ సభ్యులు తలశిల రఘురామ్ తండ్రి తలశిల చంద్రశేఖర రావు పరమప దించిన విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య సేవలు చిరస్మరణీయం



**తెనాలి మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాల నాయకుడు మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య మృతి బీసీ వర్గాలకు తీరనిలోటని ఏపీ నవచైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడిబోయిన గంగా యాదవ్ పేర్కొన్నారు. తెనాలి మార్కెట్ సెంటర్ లోని కార్యాలయంలో బుధవారం ఐలాపురం వెంకయ్య చిత్రపటానికి నవచైతన్య బీసీ సంక్షేమ సేవ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మేడిబోయిన గంగా యాదవ్ పాల్గొని వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చిన్ననాటి నుండి కష్టపడి అంచలంచలుగా ఎదిగి విజయవాడలో హోటల్ ఐలాపురం ను నిర్మాణం చేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడించినట్టు గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఆయన ఎమ్మెల్సీగా పనిచేసి బీసీ వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసినట్టు వెల్లడించారు. ఆయన మృతి బలహీనవర్గాలకు తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో బిసి నాయకులు ఎం భీష్మ పాములు, మేడి బోయిన రమణ, సిహెచ్ శ్రీనివాసరావు, ఎలమంద తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే ఉపవాస ప్రార్ధనలు ప్రారంభం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని చర్చిల్లో గుడ్ ఫ్రైడే ఉపవాస ప్రార్ధనలు ఈ భూది బుధవారం, భస్మ బుధవారం ప్రారంభం అయ్యాయని రోమన్ క్యాథలిక్ మిషన్ ఫాదర్ కిషోర్, ఏఐఎల్ సి పాస్టర్ రెవరెండ్ వై ప్రభాకరావు అన్నారు. రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చిలో మాలధారణ ధరించారు. ఈ సందర్భంగా ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ విశ్వాస యాత్రలో ఉపవాసం లాగా ఉండాలని, ఉపవాసం వలన ఇతరుల ఆకలి తీర్చే విధంగా ఉండాలని ఆయన అన్నారు. ఉపవాస ప్రార్ధనలు చర్చిలలో జరుగు సమయంలో ప్రతిరోజు క్రైస్తవులు ప్రార్ధనకు వచ్చే విధంగా ఉండాలని పాస్టర్ వై ప్రభాకర్ రావు అన్నారు. బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ డాక్టర్ ప్రకాష్ మీసాల మాట్లాడుతూ బాప్టిస్ట్ అన్ని చర్చుల్లో ఉపవాస ప్రార్ధనలు జరుగుతాయని ఆయన తెలిపారు. అన్ని చర్చుల్లో ప్రార్ధనలు ఆయా పాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

## టీడీపీ నాయకులకు మోహనరావు మృతి



**తెనాలి మేజర్ న్యూస్ :** టీడీపీ సీనియర్ నాయకులు బడుగు మోహన రావు బుధవారం మృతి చెందారు. చినరావురులోని ఆయన స్వగృహంలో భౌతికకాయాన్ని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, పలువురు టీడీపీ నాయకులు సందర్శించి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బడుగు మోహనరావు తెనాలి పట్టణ13వ వార్డు తెలుగుదేశంపార్టీ కీలక నాయకులుగా ఉన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత



**తెనాలి మేజర్ న్యూస్ :** అత్యవసర వైద్య చికిత్స కోసం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవతో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అందించారు. షేక్ షఫీ ఉల్లా, షేక్ కరీం వైద్య సదుపాయం నిమిత్తం రూ. 3.47 లక్షల చెక్కులను స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేదల ఆరోగ్య పరిరక్షణతో పాటు అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్నారని కొనియాడారు. పార్టీ నాయకులు వసంతం అశోక వర్ధన, కేసన కోటేశ్వరరావు, మల్లవరపు విజయ్, బివి చౌదరి తదితరులు అందజేశారు.

# ప్రత్యేక ఆకర్షణగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా






**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లా పర్యటనలో సభా వేదిక వద్ద ఆకర్షణీయమైన స్టాళ్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారు లను ఆదేశించారు. నరసరావుపేట లోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యం లో స్టాల్స్ ఏర్పాటుపై సమావేశం నిర్వహిం చారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా డి.ఆర్.డి.ఏ ద్వారా రూ.100 కోట్లు,మెప్మా ద్వారా రూ.50 కోట్లు రుణాలు ఇప్పించాలని ఎల్.డి.యం కు సూచించారు. వినుకొండలో ఎన్.ఎస్.పి గ్రౌండ్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం, రుణాల వితరణపై జిల్లాలో చేపడుతున్న అభ్యుదయం కార్యక్రమం, పీ.ఎం స్వానిధి, ఆర్. ఓ.ఎఫ్.ఆర్ పట్టాల, వినుకొండ హార్టికల్చర్ హబ్ చర్యలు, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కి సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం ప్రజల నుండి విధంగా తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి చెత్త నిర్వహణ చేపడుతున్న విధానం, అమృత్ 2.0 పథకం, పీ.హెచ్.సిల్లో అందుతున్న సేవలపై స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం రాంప్రసాద్, డి.ఆర్.డి.ఎ, పి.డి ఝాన్సీ రాణి, మెప్మా సీ.ఎం.ఎం పద్మజ, ఉద్యానవన శాఖ వెంకట్రావు, పీ.హెచ్.సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ కార్యకలాపాలపై అప్పా స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థుల సదస్సు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ లోని అప్పా స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంకింగ్ కార్యకలాపాలపై ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. డిపాజిట్ల నుండి డిజిటల్ చెల్లింపుల వరకూ – ఎండ్ టు ఎండ్ బ్యాంకింగ్ కార్యకలాపాలు అనే అంశంపై జరిగిన ఈ సదస్సుకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ (హైదరాబాద్) డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ వడ్లమూడి ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకాష్ వడ్లమూడి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో బ్యాంకింగ్ రంగం వేగంగా డిజిటలైజేషన్ వైపు అడుగులు వేస్తోందని తెలిపారు. తక్షణ చెల్లింపులు మరియు లావాదేవీల త్వరితగతిన పరిష్కారం కోసం బ్యాంకులు సరికొత్త వ్యవస్థలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. డిజిటల్ మోసాలను అరికట్టడానికి, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడానికి బ్యాంకులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగిస్తున్నాయని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన బి.బి.ఏ, ఎమ్.బి.ఏ కోర్సులు అభ్యసించిన విద్యార్థులకు బ్యాంకింగ్ నియామకాల్లో ప్రాధాన్యత ఉంటుందని, ఈ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన సూచించారు.ఆర్థిక వ్యవస్థకు బ్యాంకింగ్ కార్యకలాపాలు వెన్నెముక వంటివని, బ్యాంకులు ప్రజాధనంతో ముడిపడి ఉన్నందున ఇక్కడ అత్యంత కఠినమైన నియంత్రణలు మరియు పటిష్టమైన చట్టాలు అమలులో ఉంటాయని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వి.వి.ఐ.టి.యు రిజిస్ట్రార్ డావ వై. మల్లికార్జునరెడ్డి, అప్పా స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డా॥ సి.హెచ్ ఉదయ్ కుమార్, విభాగాధిపతి డావ శివకోటి రెడ్డి, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఏ. వెంకటేష్ మరియు వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 21న భద్రావతి సమేత భావనాఋషి స్వామి కళ్యాణం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణ పద్మశాలియ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న భద్రావతి సమేత భావనా ఋషి స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని, ఈ కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, మంగళగిరి పట్టణ పద్మశాలియ బహూత్తమ సంఘం అధ్యక్షులు గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా బుధవారం మంగళగిరి దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలోని శ్రీ భద్రావతి సమేత భావనారుషీ స్వామివార్ల దేవాలయంలో కళ్యాణ శుభ పత్రికల ఆవిష్కరణలో మాట్లాడారు. 19వ తేదీ సాయంత్రం గణపతి పూజ సర్వదేవత మండపారాధన, అంకురారోపణ, తీర్థప్రసాదాలు ఉంటాయని, 20వ తేదీ శుక్రవారం ఉదయం స్థానిక రెండు రామ మందిరాలు వద్ద శ్రీ భద్రావతి సమేత భావనారుషీ స్వామివార్ల పెళ్లికుమారుని ఉత్సవం ఉంటుందని అనంతరం రాత్రి 7 గంటలకు గణపతి పూజ, మూలమూర్తి హోమం ధ్వజారోహణం, తీర్థప్రసాదాల వితరణ ఉంటాయని.. ఈనెల 21న ఉదయం 11:45 నిమిషాలకు స్వామివార్ల దివ్య కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఈ శుభ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు చింతక్రింది కనకయ్య, ప్రధాన కార్యదర్శి దామర్ల కుభేరస్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, సహాయ కార్యదర్శి రామనాథం పూర్ణచంద్రరావు,వంగర లక్ష్మయ్య, మునగపాటి వెంకటేశ్వరరావు, కొల్లి ప్రసాద్, జొన్నాదుల భిక్షా రావు, చందుపట్ల భూపతి దామర్ల కనక లింగేశ్వరరావు, బిట్రా భాస్కరరావు, తిరువీదుల కిరణ్ కొల్లి శివాజీ, కొల్లి పూర్ణ, జొన్నాదుల గోవర్ధనగిరి, కవుతరపు శ్రీనివాసరావు, తీడా త్రిమూర్తులు, గుండా మధు, నందం బాబురావు, జంజనం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిక సంకల్పం

- ఆడ బిడ్డలకు అండగా జి ఆర్ సి
- లింగ వివక్ష, వేధింపుల నుంచి రక్షణ
- బాధితులకు తాత్కాలిక వసతి
- మహిళల ఆర్థిక, సామాజిక, మానసిక భరోసాకు జెండర్ రీసోర్స్ కేంద్రాలు
- పల్నాడు జిల్లాలో ఆరు కేంద్రాలు ప్రారంభం




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలతో కుటుంబానికి భరోసాను, పొదుపు సంఘాల రుణాలతో ఆర్థిక స్థిరత్వాన్ని మహిళలకు అందిస్తున్న ప్రభుత్వం వారి సమగ్ర సాధికారిత కోసం మనం ముందడుగు వేసింది. అన్ని వర్గాల మహిళల మహిళల ఆర్థిక, సామాజిక, మానసిక ఇబ్బందులకు పరిష్కారం చెప్పేందుకు, లింగ వివక్షతను రూపుమాపేందుకు,అబలలకు అండగా నిలిచేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్ల ( జి ఆర్ సి ) ను ప్రారంభించింది. పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ప్రారంభమైన ఈ జి ఆర్ సి ల పై ప్రత్యేక కథనం.



## జీఆర్‌సీలలో లభించే సేవలు

సమాజంలో జరుగుతున్న బాల్యవివాహాలు, వేధింపులను అడ్డుకోవటం, ఉన్నత విద్యను అభ్యసించేలా బాలికలకు ప్రోత్సాహం, సమాన పనికి సమాన వేతనం లభించేలా చర్యలు, మహిళలకు ఆస్తి సమస్యల్లో సహాయం, పోషకాహారం అందించడం వంటి సేవలు అందిస్తారు. వేధింపులు, బయటకు చెప్పుకోలేని సమస్యలు, చివరకు పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేసేందుకు వెనుకాడే అంశాలతో బాధపడే మహిళలకు, న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. తక్షణ రక్షణ తాత్కాలిక వసతి కల్పిస్తారు. కుటుంబ వివాదాలకు అవసరమైన కౌన్సెలింగ్ ను ఈ జెండర్ రిసోర్స్ కేంద్రాల ద్వారా అందించనున్నారు.

## మహిళలతోనే నిర్వహణ

జెండర్ రిసోర్స్ కేంద్రాల్లో అందరూ మహిళలే ఉంటారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు నడుస్తున్నాయి. ఈ కేంద్రాల్లోని కమిటీలు బాధితులకు సాయం చేస్తాయి. అవసరమైతే వారికి కొన్ని రోజులు వసతి కూడా కల్పిస్తారు. ఒక టీమ్‌లో ఐదుగురు సభ్యులుగా ఉంటారు. ఛైర్ పర్సన్, సెక్రటరీ ఇలా ఐదుగురితో బృందాలను ఏర్పాటు చేస్తారు. మహిళలకు ఏదైనా సమస్య వస్తే నేరుగా ఈ కేంద్రాలను సంప్రదించవచ్చు. డ్వాక్రా సంఘాల సభ్యులలో బాగా చదువుకున్న వారిని ఇందుకోసం రిసోర్స్ పర్సన్లుగా ఎంపిక చేస్తారు. ప్రతి సోమవారం ఈ సిబ్బంది అందుబాటులో ఉంటారు. మిగతా రోజుల్లో మహిళలు వెలుగు సిబ్బందిని సంప్రదించవచ్చని అధికారులు చెప్తున్నారు.

## పల్నాడు జిల్లాలో ఆరు కేంద్రాలు ఏర్పాటు.

పల్నాడు జిల్లాలోముందుగా శావల్యాపురం మండలం లో జి ఆర్ సి ని ప్రారంభించారు. ఆరు నియోజకవర్గాల్లో జి ఆర్ సి లు ఏర్పాటు చేయగా,మరో 2 సెంటర్లు మాచర్ల, బొల్లాపల్లి లో ప్రారంభించుకోవటానికి సిద్ధంగా ఉన్నవి. మిగిలిన అన్ని మండలములో కూడా ప్రభుత్వం వారి ఆర్థిక సహాయము తో నిమిత్తం లేకుండా, ఎవరైనా సాయం కోరి వచ్చిన మహిళలను స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నడిచే వన్ స్టాప్ సెంటర్ కు రిఫర్ చేయ వలసినదిగా అధికారులు తెలిపారు. శావల్యాపురం, మాచవరం, నాదెండ్ల అమరావతి మండలము లలో జి ఆర్ సి లు అద్దె భవనములలో ఉన్నాయి. సత్తెనపల్లి, నరసరావుపేట మండలాలో మండల సమాఖ్య భవనాలలో జి ఆర్ సి లు ఏర్పాటు చేశారు.

## జి ఆర్ సి సేవలపై అవగాహన

జెండర్ రిసోర్స్ సెంటర్ ల ద్వారా
గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళలకు లింగ అసమానతల వల్ల కుటుంబాలలో ఎదుర్కొనే సమస్యలు, గృహ హింస ఎదుర్కొంటున్న మహిళలకు తక్షణ సహాయం అందుతుంది. బాల్య వివాహాలు అరికట్టటం, సమాన పనికి సమాన వేతనం, మహిళలకు స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశాలు కల్పించటం, ఇంటిపని అందరిదీ అనే అవగాహన కల్పించటం, తద్వారా హింస లేని సమాజాన్ని నిర్మించాలని ఈ సెంటర్ల ఏర్పాటు లో ప్రభుత్వ ఉద్దేశ్యం. ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యాన్ని నెరవేర్చటానికి జండర్ కు సంబంధించిన అన్ని అంశాలు నెరవేర్చ బడేలా మహిళా సమాఖ్య ల ద్వారా,జి ఆర్ సి ల ద్వారా మహిళలు అందరికీ అవగాహన కల్పిస్తున్నాము.



**- డి ఆర్ డి ఏ -పిడి, పి. ఝాన్సీ రాణి**

## నేటి నుంచి రంజాన్ ప్రారంభం

**పొన్నూరు,మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసం గురువారం నుంచి ప్రారంభమవుతోంది. సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాలలో మంగళవారం సాయంత్రమే నెలవంక కనిపించడంతో, అక్కడ బుధవారం నుంచే ఉపవాస దీక్షలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో బుధవారం సాయంత్రం నెలవంక కనిపించింది. దీంతో గురువారం మొదటి ఉపవాసం (రోజా) ప్రారంభమవుతుంది. రంజాన్ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పనివేళల్లో సడలింపు ఇచ్చింది. ఫిబ్రవరి 19 నుండి మార్చి 20 వరకు వీరు సాయంత్రం 4 గంటలకే ఇంటికి వెళ్లేందుకు అనుమతి లభించింది. దాదాపు 31 ఏళ్ల తర్వాత మళ్లీ రంజాన్ మాసం ఫిబ్రవరి నెలలో ప్రారంభం కావడం విశేషం.







## అధిక కట్నం కోసం వేధిస్తున్న భర్త అత్తమామలపై కేసు నమోదు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ముస్సాపురం గ్రామానికి చెందిన గుంజి లక్ష్మి లావణ్య 2021 లో వివాహం జరిగింది. భర్త శ్రీనివాసరావు కృష్ణాజిల్లా నందిగామ గ్రామానికి చెందిన వ్యక్తి. అదనపు కట్నం కోసం లక్ష్మీ లావణ్యను భర్త,అత్తమామలు వేధిస్తున్నారని పెదకూరపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. ఎస్సై గిరిబాబు విచారణ చేపట్టి అనంతరం కేసు నమోదు చేశామన్నారు.

## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకున్న వినుకొండ విద్యార్థుల భరతనాట్య ప్రతిభ



**వినుకొండ మేజర్ న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో వినుకొండకు చెందిన శ్రీలక్ష్మి నృత్య కళాశాల విద్యార్థినులు భరతనాట్య ప్రదర్శనతో ప్రేక్షకులను మెప్పించారు. దేవస్థానం ఆహ్వానం మేరకు ఆలయ సాంస్కృతిక వేదికపై కళాశాల డైరెక్టర్ శ్రీమతి గాలి రేవతి దేవి శిష్యబృందం సభ్యులు మనస్విని, వైష్ణవి, ఆశ్రీత, సుహాసిని సాంప్రదాయ శైలిలో నృత్య ప్రదర్శనలు అందించారు. హిమగిరి తనయే ఎందరో మహానుభావులు బాలగోపాల తరంగం వంటి ప్రసిద్ధ కృతులను నృత్యరూపంలో ఆవిష్కరించి సభికుల ప్రశంసలు పొందారు. అనంతరం దేవస్థానం కమిటీ సభ్యులు విద్యార్థినులను సత్కరించారు.

## ప్రజల ఫిర్యాదు పై స్పందించిన కమిషనర్



**పొన్నూరు, మేజర్ న్యూస్** :తన దృష్టికీ వచ్చిన సమస్యలను అవకాశం ఉన్నత మేరకు పరిష్కారం చేస్తున్నట్లు పొన్నూరు పురపాలక సంఘ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు అన్నారు. బుధవారం విద్యా నగర్,6 వార్డు వాటర్ ట్యాంక్ సమీపంలో పిచ్చి మొక్కలు, చెట్లు దట్టంగా పెరగడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పాములు ఇతర కీటకాల భయం ఉందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల ఫిర్యాదు పై స్పందించిన కమిషనర్ , వెంటనే ఆ ప్రాంతాన్ని జంగిల్ క్లియరెన్స్ చేపట్టి, వాటర్ ట్యాంక్ పరిసరాల్లో ఉన్న పొదలను, దట్టంగా పెరిగిన చెట్లను తొలగించి ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేయించారు. వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పి.పోతురాజు ,మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమానికి రూ. 51,021 కోట్ల బడ్జెట్ కేటాయింపు

- బీసీ సమాజ అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం
- సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- కొమెర దుర్గారావు.

**మాచర్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి భారీగా ?51,021 కోట్లను కేటాయించింది. ఈ సందర్భంగా పలు కీలక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రకటించింది. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్, నాయి బ్రాహ్మణ సెలూన్‌లకు ఉచిత విద్యుత్ సరఫరా, మద్యం షాపుల్లో కల్లు గీత కార్మికులకు రిజర్వేషన్లు, మైనింగ్ రంగంలో వడ్డెరలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి నిర్ణయాలు తీసుకుంది. అదేవిధంగా మత్స్యకారులకు 'మత్స్యకార భరోసా' పథకం, ఆటో డ్రైవర్లకు 'సేవతో' పథకం అమలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లకు, అలాగే మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలపడే దిశగా ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.



## మత విద్వేషాలు రెచ్చగొట్టడం సిగ్గుచేటు



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతుంటే వాటికి పరిష్కారం చూపకుండా పేదవాడు తినే రొట్టె దగ్గర మత విద్వేషాలు రెచ్చగొట్టడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ అన్నారు. తాడేపల్లి మండలం లోని ఉండవల్లి గ్రామంలో బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు .మత విద్వేషాలకు గురైన కోవా విక్రయత వలీ కి మద్దతుగా ఈ ప్రదర్శన నిర్వహించారు. ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని మతోన్మాదంతో ఇటువంటి చర్యలకు పాటు పడటం పట్ల తీవ్రంగా విమర్శించారు. పది రూపాయలు అమ్మే రోటే కల్తీదని యాగి చేయటం సిగ్గుచేటు అన్నారు. రొట్టెలు అమ్మే వలి కి ప్రజా ప్రతినిధులు ప్రజలు అండగా నిలవడాన్ని ఆయన స్వాగతించారు. ఉన్మాదాన్ని రెచ్చగొట్టే వారిని సమాజం నుండి వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ అధ్యక్షులు ఎం రవి బురుగ వెంకటేశ్వర్లు జే నవీన్ ప్రకాష్ సీ హెచ్ సుందర రావు ఆ వి రాఘవయ పీరు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయీభవ, ఇంటర్ విద్యార్థులకు ఆశీస్సులు

## - ఇంటర్మీడియట్ విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడిన జిల్లా కలెక్టర్



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** "ఇంటర్మీడియట్ విద్యార్థులు అందరూ ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆకాక్షించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా బుధవారం వసతి గృహాల్లో ఉండి ఇంటర్మీడియట్ కు పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చారు. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 24వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉంటాయని అన్నారు. జిల్లాలో 87 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మొత్తం 68,898 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని తెలిపారు. వీరందరిలోనూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు టాపర్స్ గా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో ఉండాలని ఇప్పటి వరకు చదివిన సబ్జెక్టులను క్షుణ్ణంగా పునఃశ్చరణ చేయాలని సూచించారు. ఎటువంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రశాంతంగా పరీక్షలు రాసినప్పుడు మాత్రమే పూర్తి స్థాయిలో పరీక్షలు చక్కగా రాయగలమని అన్నారు. ఈ రెండు రోజులు మరింత ప్రశాంతత పొందాలని చెప్పారు. బాగా తెలిసిన జవాబులను ముందుగా రాయడం వలన మన మీద మనకు విశ్వాసం పెరుగుతుందని అన్నారు. భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత కీలకమని ఈ పరీక్షలను ఎవరు అశ్రద్ధ చేయవద్దని సూచించారు. బాగా చదవలేదని భయం కూడా అవసరం లేదని ప్రశాంత వాతావరణంలో రాయడం వలన వచ్చిన జవాబులు బాగా రాయగలమని అన్నారు. ఈ పరీక్షలు ఉన్నత స్థాయి విద్యా




ఉద్యోగ అవకాశాలకు పునాది వంటిదని గ్రహించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయి పరీక్షలు అనేకం ఉన్నాయని వాటిలోనూ పోటీ పడాలని సూచించారు. భవిష్యత్తుకు పునాది వేసే ఈ పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లోనూ అశద్ధ చేయవద్దని అత్యుత్తమ మార్కులు సాధించుటకు కృషి చేయాలని చెప్పారు. వసతి గృహాల్లో ఉండి చదివిన అనేకమంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత పదవుల్లో ఉన్నారని, వసతి గృహ విద్యార్థులు ఎవరికి తీసిపోరని నమ్మకం ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి ఆత్మస్థైర్యాన్ని నింపుకోవాలని, కృషి, పట్టుదల ఉండాలని, అవి జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకు వెళ్తుందని హితబోధ చేశారు. మన జీవితం మన చేతుల్లో ఉందని మనలో సాధించాలనే పట్టుదల ఉంటే సాధించగలమని చెప్పారు. జీవితంలో ఏమి కావాలి అనుకుంటున్నామో దానిని విజువలైజేషన్ చేసుకోవాలని తద్వారా ప్రతి రోజు ప్రేరణ పొందాలని, అందుకు తగిన విధంగా కృషి చేయాలని అప్పుడు తప్పకుండా సాధించగలమని అన్నారు. ప్రతి ఒక్కరూ టాపర్ గా నిలవడానికి ఆలోచన చేయాలని ప్రేరణ కల్పించారు. వసతి గృహంలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని అదే నా ఆశయమని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో గుంటూరు జిల్లా టాప్ ర్యాంకులో నిలవాలని, వసతిగృహంలో చదివిన గుంటూరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులలో నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ఫిర్యాదులు అందుతున్నాయి

## - అగ్రిమెంట్, వర్క్ ఆర్డర్ లేకుండా చేపట్టవద్దు

## - ఎస్ఈ, కాంట్రాక్టర్లతో సమావేశంలో కమిషనర్ హెచ్చరిక



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎస్ఈ, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత కాంట్రాక్టర్ల సమస్యలు వారిని అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ త్వరలో సమస్యల పరిష్కారానికి మెరుగైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో వార్డ్ ల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. కొందరు పనులను అసంపూర్తిగా చేస్తున్నారని, నిర్మాణ సామగ్రి కూడా రోడ్ల మీద



వేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని తమ దృష్టికి తెస్తున్నారన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను నిధి పోర్టల్ ల్లో అప్ లోడ్ చేయడంపై ఇటీవల జిఎంసి అకౌంట్స్, ఆడిట్, ఇంజినీరింగ్ అధికారులకు శిక్షణ ఇప్పించామన్నారు. అత్యవసర పనులు మినహా అగ్రిమెంట్, వర్క్ ఆర్డర్ లేకుండా చేపట్టవద్దని స్పష్టం చేశారు. నిర్మాణ పనులకు జిఎంసి ట్రీట్ చేసిన త్రాగునీటిని అందించడం సాధ్యం కాదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండా రమేష్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.